క్లుప్తంగా

జీపీ కార్యాలయం తనిఖీ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని బెజుగంచెరువుతండా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఎంపీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీపీ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఇంటిపన్నుల వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

అనుమతి లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా నడుపుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చా, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం డీఈవో ఎస్.రాజుకు వినతి పత్రం అందజేశారు. నాయకులు జీవీఎం విఠల్, అరుణ్, సురేష్ తదితరులున్నారు.

ఎరువుల స్టాక్ పరిశీలన



బీబీపేట: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా స్టాక్ నిల్వలను గురువారం ఏవో పవన్‌కుమార్ పరిశీలించారు. రైతులకు అందించడానికి దుకాణాల్లో ఉన్న నిల్వ, కావల్సిన స్టాక్ వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే రైతులకు అందించాలని వ్యాపారులకు సూచించారు.

అలిశెట్టికి ఘన నివాళి



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని కర్షక్ బీఎడ్ కళాశాలలో గురువారం తెలంగాణ రచయితల వేదిక (తెరవే)ఆధ్వర్యంలో ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్‌కు ఘన నివాళి అర్పించారు. ప్రభాకర్ జయంతి సందర్భంగా తెరవే ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన కవిత్వాలను వినిపించారు. జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్, తెరవే ప్రతినిధులు అల్లి మోహన్‌రాజ్, మంద పీతాంబర్, వైద్యశేషారావు, బి.నాగభూషణం, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పిటిషన్ ఉపసంహరించుకోవాలి

బాన్సువాడ రూరల్: గిరిజనులకు ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లను రద్దుచేయాలని కోరుతూ ఆదివాసి ఉద్యోగుల సంఘం సుప్రింకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని బంజారా సేవాసంఘం మండల అధ్యక్షుడు రాముురాథోడ్ కోరారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగాలకు గిరిజన విద్యార్థులు సన్నద్ధం అవుతున్న తరుణంలో ఉద్యోగాలు రాకుండా అడ్డుకోవాలని చూడటం బాధాకరమన్నారు. సుప్రింకోర్టు పిటిషన్‌ను రద్దుచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న వాలీబాల్ టోర్నీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంకేంద్రంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలు గురువారం కొనసాగాయి. ఎమ్మెల్యే సురేందర్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 54 జట్లు పాల్గొన్నాయి. ఉదయం 9గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పోటీలను నిర్వహిస్తున్నారు. సర్పంచ్ సంజీవులు, వైస్ ఎంపీపీ నర్సింలు,, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

ఎల్లారెడ్డిరూరల్/నాగిరెడ్డిపేట/దోమకొండ/పిట్లం/మద్నూర్: ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, మద్నూర్ మండలకేంద్రాల్లో గురువారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్లను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. అలాగే దోమకొండలో బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. పిట్లంలో సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యూనియన్ నా యకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలకేంద్రాలు, గ్రామాల్లోని వివేకానంద విగ్రహం, చిత్రపటాలకు స్థానిక యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లాకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డిలో పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. అలాగే విద్యాసంస్థల్లోనూ వివేకానంద జయంతి, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. –సాక్షి నెట్‌వర్క్, కామారెడ్డి



కామారెడ్డిలో బీజేవైఎం ఆధ్వర్యంలో 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న బీజేపీ నేత రమణారెడ్డి



భిక్కనూర్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న గ్రామస్తులు..



రామారెడ్డి ప్రభుత్వ కళాశాలలో..



తాండూర్ ఉన్నత పాఠశాలలో..



కృష్ణాజీవాడి గ్రామంలో..



ఎల్లారెడ్డిలో 2కే రన్ ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్



వజ్జపల్లి తండా పాఠశాలలో..



దోమకొండ మండల కేంద్రంలో..



ముంబోజీపేట తండా గ్రంథాలయంలో..



తలమడ్ల గ్రామంలో..



భిక్కనూరు మండల కేంద్రంలో..



పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో..



మద్నూర్ మండల కేంద్రంలో..



బోర్లం క్యాంపులో..



పిట్లం మండల కేంద్రంలో..



కామారెడ్డి జిల్లా గ్రంథాలయంలో..



కామారెడ్డి టీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో..



కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

యువజనోత్సవ క్రీడాపోటీలు

బాన్సువాడ టౌన్: పట్టణ పోలీస్ శాఖ, కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని మినీ స్టేడియంలో ప్రో కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేత బాన్సువాడ బి జట్టుకు నిర్వాహకులు కప్‌ను అందజేశారు.
బిచ్కుంద(జుక్కల్): మండలకేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఎస్సై శ్రీధర్‌రెడ్డి బహుమతులు, మెమెంటో అందజేశారు.





బాన్సువాడలో విజేతకు కప్ అందజేస్తున్న డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి.. బిచ్కుందలో..

'కంటి వెలుగు'ను పకడ్బందీగా నిర్వహించాలి



ఎల్లారెడ్డిలో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీవో శ్రీనునాయక్



నెమ్లి గ్రామంలో సమావేశానికి హాజరైన సిబ్బంది

లింగంపేట(ఎల్లారెడ్డి): కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శోభారాణి సూచించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది, ఆశ వర్కర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.18న మోతె, లింగంపేట గ్రామాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.
ఎల్లారెడ్డి: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, గాంధారి, లింగంపేట మండలాల అధికారులతో ఆర్డీవో శ్రీనునాయక్ కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఎల్లారెడ్డి డివిజన్‌కు 10 కంటి వెలుగు బృందాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.
నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని నెమ్లి గ్రామంలో గురువారం కామారెడ్డిజిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజగౌడ్ కంటి వెలుగు కార్యక్రమంపై ఆశాలకు శిక్షణ కల్పించారు. ఆశలు విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆయన సూచించారు.
భిక్కనూరు: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో అనంతరావ్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు కంటి వెలుగును విజయవంతం చేయాలన్నారు. ఎంపీపీ గాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు 'కంటి వెలుగు'పై సమీక్ష..

ఎల్లారెడ్డి: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాధవి అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లుని ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.
నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమ నిర్వహణపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడవో రఘు ఒక ప్రకటనలో సూచించారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయాలి

మద్నూర్(జుక్కల్): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు కావాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ లక్ష్మీబాయి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. ఐకేపీ శాఖలో పనిచేసే సిబ్బంది, మహిళ సంఘాల సభ్యుల వద్ద రుణాలకు సంబంధించిన డబ్బులు వసూలు చేసి, బ్యాంకులలో కట్టకుండ వాడుకుంటున్నట్లు జరుగుతోందని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సురేశ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు దీన్‌దయాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, వైస్ ఎంపీపీ జైపాల్‌రెడ్డి, ఎంపీడివో రవీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.



ఐకేపీ ఏపీఎంను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే సింధే

బడుల్లో సంక్రాంతి సంబురాలు

మాచారెడ్డి/బీబీపేట/భిక్కనూరు/కామారెడ్డి అర్బన్/లింగంపేట/రాజంపేట: జిల్లాలోని పలు మండలాల్లో గల ప్రభుత్వ, ప్రయివేటు బడుల్లో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో ముగ్గులు వేశారు. పలువురు విద్యార్థులు హరిదాసు వేషధారణలో అలరించారు. గాలిపటాలను ఎగురవేశారు. అలాగే కామారెడ్డిలోని విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.



జనగామ ప్రాథమికోన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



భవానీపేట పాఠశాలలో..



భిక్కనూరు మండల కేంద్రంలో..



కామారెడ్డిలో సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు



బీబీపేట మండల కేంద్రంలో..



శివాయిపల్లి పాఠశాలలో..



విద్యానగర్ కాలనీలో విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలో వివేకానంద విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని వివేకానంద విగ్రహ కమిటీ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రశాంత్‌గౌడ్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

జీపీ ట్రాక్టర్‌లకు జీపీఎస్

బాన్సువాడ రూరల్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం మండలంలోని 25గ్రామ పంచాయతీలకు చెందిన ట్రాక్టర్‌లకు అధికారులు జీపీఎస్ పరికరాలు బిగించారు. మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

నేడు శ్రీగోదాదేవి కల్యాణోత్సవం

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని శ్రీ గోదారంగనాథ స్వామి ఆలయంలో శుక్రవారం గోదాదేవి కల్యాణం, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ హాజరు అవుతున్నారన్నారు.

సాయి మందిరంలో అన్నదానం

కామారెడ్డి అర్బన్: మండలంలోని ఉగ్రవాయి షిర్డీ సాయి మందిరంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆలయ పునర్నిర్మాణం కోసం తీర్మానం



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి దళితవాడలోని కోదూరి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం కోసం ఆలయ ప్రతినిధులు గురువారం తీర్మానించారు. ఇందుకోసం ప్రజల సహకారం తీసుకుంటామని ఆలయ ప్రతినిధులు పేర్కొన్నారు.

సంక్షిప్తం

విగ్రహ ఏర్పాటుకు విరాళం



నస్రుల్లాబాద్(బీర్కూర్): మండల కేంద్రంలో తుల్జా భవాని విగ్రహ ఏర్పాటుకు గురువారం బీజేపీ నాయకుడు చందు రూ.25వేల విరాళం అందించారు. నాయకులు కుమార్, రాంచందర్, నరేష్ ఉన్నారు.

మద్నూర్ ఎంపీడీవోగా రవీశ్వర్‌గౌడ్

మద్నూర్(జుక్కల్): మండల ఎంపీడీవోగా రవీశ్వర్ గౌడ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. జుక్కల్ నుంచి ఆయన బదిలీపై వచ్చారు.

రాజంపేట ఎంపీవోగా రఘురాం

రాజంపేట: మండల పంచాయతీ అధికారిగా రఘురాం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆర్మూర్ మండలంలో విధులు నిర్వహించిన రఘురాం పదోన్నతిపై రాజంపేట ఎంపీవోగా నియామకం అయ్యారు.

ముగిసిన ఇంటర్వ్యూలు

మాచారెడ్డి(కామారెడ్డి): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు ముగిశాయి. 50 మంది ఇంటర్వ్యూలకు హాజయ్యారు.

లైబ్రరీకి రిజిస్ట్రేషన్ పత్రం అందజేత

రాజంపేట: మండలంలోని కొడాపూర్ గ్రంథాలయానికి గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన వడ్ల రాములు రిజిస్ట్రేషన్ కోసం రూ. 10వేల నగదు అందజేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

రైతుకు ఎస్సై సహకారం..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కామారెడ్డి–ఎల్లారెడ్డి రహదారిపై వెళుతున్న ఓ ట్రాక్టర్ పైనుంచి వడ్ల సంచులు కిందపడిపోగా.. కృష్ణాజీవాడికి వెళుతున్న ఎస్సై ఆంజనేయులు రోడ్డుపై పడిన వడ్ల సంచులను గమనించి, వాటిని రహదారి పక్కకు జరిపారు. దీంతో ఇతర వాహనాలకు అంతరాయం తొలిగిపోయింది. ఈసందర్భంగా సదరు రైతు ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ఐవీ, టీబీపై అవగాహన



రాజంపేట: మండలంలోని కొండాపూర్‌లో గురువారం మహిళా సంఘ సభ్యులకు లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, టీబీపై అవగాహన కల్పించారు. అలాగే పలువురికి రక్త పరీక్షలు నిర్వహించారు.